నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 26 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 20





# టెండర్లకు వేళాయె

నేటి నుండి మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ

నూతన ఎక్సైజ్ పాలసీ పై మార్గదర్శకాలు జారీ

పెరిగిన లైసెన్స్ ఫీజు

ఎస్సీ, ఎస్టీ, గౌడ్‌లకు రిజర్వేషన్

వరంగల్ జిల్లాలో తగ్గిన మద్యం షాపు లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ కు మార్గదర్శకాలు జారీ చేశారు. కొత్త మద్యం దుకాణాల దరఖా స్తులు శుక్రవారం (నేటి) నుండి స్వీకరించనున్నారు. రెండేళ్ల కాలానికి 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్స్‌లు జారీ చేయనుంది. ఈనెల 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న లక్కి డ్రా నిర్వహించి షాపులు కేటాయించనున్నట్లు అధికారులు తెలిపారు. వరంగల్ జిల్లాలో మద్యం షాపులు తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు మిగతా 2లో..



# పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ పథకం

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ : విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, సెప్టెంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: ఇందిరమ్మ పథకంతో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకం మిగతా 2లో..

# ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు సొంతమవుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో మిగతా 6లో..

## చోరీలకు పాల్పడిన నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్



4లో..

## ప్రమాదకరంగా మారిన భాగిర్తిపేట రహదారి

3 లో





6 లో

## మహా లక్ష్మీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు


## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజనీర్

జనగామలో డీఈఈ ఆఫీస్ లో ఇంజనీరు గా విధులు

6 లో



## రామప్పను సందర్శించిన అమెరికన్లు



వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబరు 25 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రాఖ్యాత రామప్ప దేవాలయాన్ని అమెరికాకు చెందిన(లేవ్ )గురువారం సందర్శించరు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూజలు చేసి తీర్థప్రసాద్ అందజేశారు. అనంతరం వారికి ఆలయ చరిత్ర, శిల్పకళా వైభవం గురించి సౌత్ ఇండియన్ గైడ్ రాజేంద్ర, స్టేట్ గైడ్ మధు, రామప్ప టూరిజం గైడ్ విజయ్ కుమార్లు వివరించారు అనంతరం రామప్ప సరస్సును సందర్శించి తిరుగు ప్రయాణం అయ్యారు.

## తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ చంద్ర ప్రకాష్



శాయంపేట, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను గురువారం మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ తహసిల్దార్ కార్యాల యంలో కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలయొక్క వినతులను త్వరగా పరిష్కరించి న్యాయం జరిగేలా చూడాలని తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ను కోరారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



శాయంపేట, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ జీవిత సారాన్ని గుర్తు చేశారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన సంఘం స్థాపకులలో ఒకరని, ఆయన జీవితం ఏకత్వం, మానవతా భావన, అంత్యోదయ సిద్ధాంతాలకు ప్రతిక అని కొనియాడారు. విద్యార్థులు, యువత, ప్రజల జీవితాలను మార్గదర్శకంగా మార్చిన ఆయన సిద్ధాంతాలు, సూత్రాలు ప్రస్తుత సమాజానికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జరంగంలో చేసిన సేవలు, సామాజిక సదుపాయాల పట్ల ఆయన ఇచ్చిన దృష్టి,మానవతా సూత్రాల పట్ల ప్రత్యేకంగా చెప్పారని, ఆయన ఆలోచనలు సమాజంలోని అసమానతల నివారణకు మార్గదర్శకంగా అందరికీ సమాన అవకాశాలు ఇవ్వడం వంటి విలువలను ప్రతిబింబిస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, యువ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, నాయకులు బాసాని నవీన్, గొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ పథకం

మొదటి పేజీ తరువాయి..

ప్రవేశపెట్టిందని, దశలవారీగా పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో 300 మందికి ఇందిరమ్మ మంజూరు పత్రాలను పంపిణీ,మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ మాసం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లను అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎలాంటి ఆందోళన చిన్న రాగానే దశలవారీగా అర్హులైన పేదలంద రికీ ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఇలాంటి అవినీతికి తావు లేకుండా పార దర్శకంగా లబ్ధిదారులకు పంపి ణీ పత్రాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 మంజూరు అయ్యాయా న్ని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇల్లు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక ఇల్లు అందించలేదని విమర్శించారు. మంజూరైన ఇళ్లకు ఐదు లక్షలతో నిర్మాణం జరుగుతుందని నాలుగు విడతలుగా నిధులు విడుదల చేస్తామని అన్నారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. 400 నుండి 599 ఎస్ ఎఫ్ టి వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు.







అంతకుమించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. సిమెంట్ తక్కువ ధరకు అందించాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. రైతు రుణమాఫీ, విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. ఒక ఇల్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాలుగా నిలిచిపోవుటమని తెలిపారు. పేదలకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మార్కుల ప్రాంత ప్రజల కు సేవ చేయడానికి వచ్చామని సేవలు చేయాలనీ ప్రజల మనలు పొందాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో జప్యాం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల పర్యవేక్షణ చేయాలని ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవో, గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాలు నుంచి కోతలు విధిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమరులు ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పాయదర్శకంగా అర్హులను ఎంపిక చేసామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇల్లు నిర్మాణం చేపట్టాలని, నాలుగు విడతలుగా లబ్ధిదారులకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు తర్వాత గతిన ఇల్లు నిర్మాణం చేపట్టాలని ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీల కు సీమంతం కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ అని చెక్కులను అందజేశారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడి లోకి లాల్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈ ఈ శ్వేత, సిడిపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల కు వేళాయె

మొదటి పేజీ తరువాయి..

### ఒక్కో దుకాణానికి రూ. 3లక్షల ఫీజు

ఒక్కో దరఖాస్తుకు గతంలో రూ. 2లక్షలు ఉండగా ప్రస్తుతం ఒక్కో దుకాణానికి రూ. 3 లక్షలు(నాన్ రిఫండేబుల్) గా నిర్ణయించారు. దరఖాస్తు ఫీజును రూ. 3 లక్షల డిడితో లేదా చలాన్ ద్వారా చెల్లించవచ్చు. ఒక్కో వ్యక్తి ఒక్కో దుకాణానికి ఎన్నో దరఖాస్తులైనా సమర్పించవచ్చు. జిల్లా కేంద్రంతో పాటు రాష్ట్రంలోని ఏ మద్యం దుకాణానికైనా టెండర్ వేసే వీలుంది.

### నవంబర్‌తో ముగియనున్న లైసెన్స్ కాలం...

మద్యం దుకాణాల ప్రస్తుత లైసెన్స్ గడువు నవంబర్ 30 తో ముగియనుంది. స్థానిక సంస్థలకు సెప్టెంబర్ 30వ తేదిలోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు పూర్తి చేసి ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఆ సమయంలో మద్యం షాపు టెండర్ల కు వీలుండదనే ఆలోచనతో ముందుగానే నోటిఫికేషన్ జారీ చేసినట్లు మద్యం వ్యాపారులు పేర్కొంటున్నారు. కాగా గతంలో ఉన్న మద్యం పాలసీ విధానాన్ని ఈ సారి కూడా అమలు పరచనుంది. 2025 డిసెంబర్ 1 నుండి 2027 నవంబర్ వరకు రెండేళ్ల కాలానికి దుకాణాలను కేటాయిస్తారు. నాన్ రిఫండబుల్ ఫీజు గతంలో రూ. 2 లక్షలు ఉండగా ఈ సారి3 లక్షలుగా నిర్ణయించారు. ఒక్కరు ఎన్ని దరఖాస్తులైనా వేయవచ్చు.

### సిద్ధమవుతున్న ఆశావహులు...

మద్యం వ్యాపారులు , ఆశావహులు టెండర్లు వేసేందకు సిద్ధం అవుతున్నారు. నాన్ రిఫండబుల్ ఫీజు రూ. 3 లక్షలు నిర్ణయించినందున నలుగురు కలిసి ఒకరి పై దరఖాస్తు చేసేందకు ఏర్పాట్లు చేసుకుం టున్నారు. పబ్లిక్ డిమాండ్ ఉన్న చోట పోటీ ఎక్కవనే ఉండనుంది. దీంతో పెద్ద సంఖ్యలో వ్యాపారులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు.

### లాటరీ పద్ధతిలో కేటాయింపు...

నూతన మద్యం టెండర్ల కు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫికేషన్ జారీ చేసింది. నేటి నుండి టెండర్లు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ నెల 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తులు అక్టోబర్ 23 న లక్కి డ్రా నిర్వహించి షాపులు కేటాయిస్తారు. దుకాణాల వారీగా వచ్చిన దరఖాస్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డబ్బాల్లో వేసి దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ డ్రా తీయనున్నారు.

# మానవతావాది పండిత్ దీన్ దయాళ్



**మాజీ ఎమ్మెల్యే - మార్తినేని ధర్మారావు**

**వరంగల్ జిల్లా కార్యాలయంలో దీన్దయాళ్ జయంతి వేడుకలు**

గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): సిద్ధాంతకర్త పండిట్ దీన్దయాళ్ ఏకాత్మత మానవతావాది అని ఆయన సిద్ధాంతాలు కొనసాగిస్తూ భారతీయ జనతాపార్టీ ముందుకు వెళ్తోందని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు.గురువారం కోటగండి వద్ద నున్న వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో దీన్దయాళ్ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దీన్దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాళ్ ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంత్యోదయ పథకం ఆయన నిర్దేశించేందనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి ప్రధాని మోదీకి మద్దతు ఇవ్వాలని అన్నారు.అనంతరం సేవ పక్షం లో భాగంగా తల్లి పేరు మీద ఒక్క మొక్క కార్యక్రమంలో బాగంగా కిసాన్ మోర్చ అధ్యక్షుడు బైరి నాగరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా, వన్నాలా వెంకటరమణ,బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ గట్టిగప్పుల రాంబాబు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ , ఎరుకుల రఘునా రెడ్డి,గడల కుమార్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ,సేవా పక్షం కో కన్వీనర్లు కర్నె రవీందర్, కొంతం సంగీత్,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్,ముంద్రాతి వెంకటేశ్వర్లు,అల్లి అజయ్ ,జెట్లింగ్ శివప్రసాద్,కారంపూడి ఉమేష్ నేత,జక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు- కొంగర రవి కుమార్**

**దిన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా**

**మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు**



గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో కొనాయిమకూల గ్రామంలో పండిట్ దిన్ దాయల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కొంగర రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో చివరి అంచున ఉన్న వ్యక్తి అభ్యుదయమే నిజమైన అభివృద్ధి అని పండిట్ దిన్ దాయల్ ఉపాధ్యాయులు ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతంను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల కోసం, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జయంతి సందర్భంగా ప్రజలంతా ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కొంగర రవికుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సల్ల రాజు,మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్,గిరిజన మోర్చా అధ్యక్షుడు బాధవత్ రమేష్ నాయక్, కందారి మురళి, సల్ల రమేష్, ఎల్లబోయిన కుమారస్వామి,కోట ఏలీయా, నాంపెల్లి శ్రీకాంత్, కోట అనిల్, మర్రి రాజకుమార్, ఎంబడి శివ, కొంగర పోతాన్ బాబు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని గొల్లపల్లిలో ప్రతిష్టించిన దుర్గామాత ప్రత్యేక పూజలు అందుకుంటుంది.నవరాత్రుల్లో బాగంగా గురువారం కుంకుమ పూజ కార్యక్రమం అర్చకులు భాగవతుల మోహన్ శర్మ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండలంలో

## వికసించిన కుసుమం మౌనిక



మల్లంపల్లి సెప్టెంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య) : మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన అల్లపు మౌనిక నూతన జిల్లా ములుగు నూతన మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన అల్లపు సమ్మ య్య సరోజన గార్లకు ఇద్దరు కూ తుళ్లు పెద్దమ్మాయి అయినా అల్లెపు మౌనిక ఒకటి నుండి పదవ తరగతి వరకు మల్లంపల్లి లో గల సిద్ధార్థ హై స్కూల్ లో మరియు ఇంటర్ కాకతీయ కాలేజీలో హైదరాబాదులోని సెయింట్ ప్రావిన్స్ డిగ్రీ కాలేజీలో చదువుకొని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డు ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పోస్టింగ్ కేటాయించారని తెలుపుతూ తండ్రి పల్లెకు సమ్మయ్య గారు మల్లం పెళ్లిలో గతంలో ఎర్రమట్టి పని చేస్తూ రోడ్డుపైన వాహన పంచర్ షాపు దుకాణం పెట్టి దినదిన కూలీల తన ఇంటి ఖర్చులను మరియు ఇద్దరు పిల్లల చదువు ఖర్చులను పెట్టుకుంటూ ఇద్దరు అమ్మాయిలను మంచి చదువులు చదివించి సమాజానికి ఉపయోగపడాలని సేవ చేయాలని చెప్పేవాడు తండ్రి చెప్పిన మంచి మాటలకు విని మౌనిక గ్రూప్ వన్ లో విజయం సాధించింది మొదటి నుండి మౌనిక చదువులో ముందుండి అన్ని ఫస్ట్ క్లాసులో పాస్ అవుతూ వచ్చేదని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# ప్రమాదకరంగా మారిన భాగిర్తిపేట రహదారి

**చెట్ల కొమ్మలతో మూసుకుపోయిన మార్గం**

**పండుగ వేళ దారి గుండా రాకపోకలకు అంతరాయం**

**రాత్రివేళ ప్రయాణం మరింత ప్రమాదకరం**

**వీటికితోడు వర్షాల కారణంగా దారిపొడవునా గుంతలు**

**అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**







రేగొండ, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని భాగిర్తిపేట గ్రామం నుండి పెద్దంపల్లి మీదుగా రేగొండ మండల కేంద్రం వైపు వెళ్ళే ప్రధాన రహదారి చెట్ల కొమ్మలతో మూసుకుపోవడంతో పండుగ వేళలో ప్రయాణం వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెట్ల కొమ్మలు రహదారిపైకి వాలి పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. రహదారిపై కొమ్మలు పూర్తిగా అడ్డంకిగా మారడంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగిస్తున్నారు. వీటికి తోడు ఎడతెరిపి లేని వర్షాల కారణంగా దారిపొడవునా గుంతలు ఏర్పడి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం గుండానే భాగిర్తిపేట, దుంపిల్లపల్లి, గూడెపల్లి గ్రామాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో రేగొండ, పరకాల, హన్మకొండ వైపు వెళ్తారు. పైగా బతుకమ్మ, దసరా పండుగల సమయం కావడంతో రాకపోకలు మరింత పెరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన దారి కావడంతో సమస్య తీవ్రత పెరిగింది. రాత్రివేళలో ఈ దారి గుండా ప్రయాణం అత్యంత ప్రమాదకరం. ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏమైనా ప్రమాదం జరిగాక చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని, సంబంధిత అధికారులు ఆలస్యం చేయకుండా చెట్ల కొమ్మలను తొలగించి, గుంతలకు మరమ్మతులు చేసి రహదారి గుండా ప్రయాణం సురక్షితం చేయాలని ప్రజలు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దుర్గామాత దీవెనలు అందరిపై ఉండాలి

### మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, సెప్టెంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.కాటారం మం డలం తన స్వగ్రామమైన ధన్వాడలో గల దత్తాత్రేయ స్వామి వారి మందిరంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భవాని మాతా అమ్మవారి విగ్రహం వద్ద గణపతి హోమం, నవగ్రహ హోమం, మహా చండీయాగం నిర్వహించారు. లోకమాత దుర్గాదేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు అధిక దిగుబడులు రావాలని కోరినట్లు ఆయన తెలిపారు. దుర్గ భవాని దీక్ష మాల ధారణ చేసిన భక్తులతో, గ్రామ ప్రజలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబుకు ఆశీర్వచనాలు అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ బెన్ షాలోన్



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్25,మేజర్ న్యూస్(సూర్య): భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోన్ అన్నారు. గురువారం ఆయన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో ఆకస్మికంగా సందర్శించి సాదా బైనామా , భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, అసైన్డ్ భూముల 22-ఏ ను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంను సందర్శించి అధికారులతో సమీక్షించారు.సాదా బైనామ కొరకు నోటీస్ లు ఇచ్చారా, సమస్యల పరిష్కారం కొరకు తీసుకుంటున్న చర్యలను సంబంధించిన వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. భూములను తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాతనే నిర్ణయాలు తీసుకోవాలని, తదనంతరం సాదా బైనామ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ డి.ఎస్.వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా ఎన్నికల విధులు నిర్వహించాలి




### జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్, సెప్టెంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించిన వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు



అనుగుణంగా నిర్వహించి పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిప్యూటీ సీఈఓ , జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడిన నిందితులకై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయండి




### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్: చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వారిని అరెస్ట్ చేసి నిందితుల నుండి చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. గురువారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వ విద్యాలయ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన చోరీలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ ఉన్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించు కోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించ వద్దన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వాయ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయాలన్నారు. సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా



నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర ఉన్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో ఉండాలని, ట్రాఫిక్, ఎన్ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలీస్ స్టేషన్లోని సిబ్బంది రోటేషన్ పద్దతిలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఇందుకోసం వారంలో ఒక రోజు శ్రమదానం చేయాల్సి ఉంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్కుమార్, వరంగల్ , జనగామ ఏఎస్పీలు శుభం, చేతన్నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్రావు, బాలస్వామి, సురేష్కుమార్,తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకై వారంలో ఒకరోజు శ్రమదానం చేయాలి



### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ : పరిశుభ్రత కొరకు వారంలో ఒకరోజు శ్రమదానం చేపట్టి స్వచ్ఛతాహి సేవకు బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమ అమలులో భాగంగా 17వ స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమ అమలులో భాగంగా 2025, సెప్టెంబర్ 17వ తేదీ నుండి 2వ తేదీ అక్టోబర్ మహాత్మా గాంధీ జయంతి వరకు జరుగుతున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో భారత దేశ ప్రధాన మంత్రి దామోదర దాస్ నరేంద్రమోది పిలుపుమేరకు జనగామ మండలం శామీర్పేట గ్రామంలో నిర్వహించిన ఏక్ దిన్ ఏ గంట ఏక్ సాత్ అనే కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ విచ్చేసి శ్రమదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలచే కలిసి కలెక్టర్ ఒక గంట పాటు శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ గ్రామంలో దేవీ నవరాత్రులు జరుపుతున్న సందర్భంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పండాల్ స్వచ్ఛ మండపంలో కలెక్టర్ చేత ప్రత్యేక పూజలు జరిపించి తదనంతరం గ్రామ ప్రజలందరి చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ₹కనీసం వారంలో మీకోసం మీరు మీ ఇంటిలో మీ వాడలో ఒక గంట పాటు శ్రమదానం చేస్తే అది మీ ఇంటి ఆరోగ్యానికి సోపానం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత కొరకు శ్రమదానం చేపట్టి స్వచ్ఛత పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామ పారిశుధ్య కార్మికులకు కలెక్టర్




శాలువాలచే సన్మానం చేసి ప్రత్యేకంగా అభినందిస్తూ స్వచ్ఛతాహి సేవ టీ షర్ట్స్, క్యాప్స్ అందించారు. అంతకుముందు జిల్లా పంచాయతీ అధికారి స్వరూప , జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్ , జిల్లా అదనపు పీడి చంద్రశేఖర్ , ఎంపీడీవో సంపత్ , పంచాయతీ కార్యదర్శి స్వప్న లు కలెక్టర్ కు ₹స్వచ్ఛ బతుకమ్మ తో స్వాగతం పలుకుతూ స్వచ్ఛ బతుకమ్మ ఆట ఆడి స్వచ్ఛత నినాదాలు చేసారు. ర్యాలీగా వెళ్లి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపిఎం శంకరయ్య , గ్రామ ప్రజలు, స్వయం సహాయక సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### గౌరీమాతకు పూజలు నిర్వహించిన ఆదనవు కలెక్టర్, డిఆర్ ఓ, అధికారులు, మహిళలు



వరంగల్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ పండు గను పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం, తెలంగాణ గెజిటెడ్, నాన్ గెజిటెడ్, రెవిన్యూ, 4వ తరగతి ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా అధికారులు, తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు పూజలు చేశారు. రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఉద్యోగినులు ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను





ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఉత్సవాల్లో టిజిఓ సంఘం జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు రాం కిషన్, 4వ తరగతి రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కలెక్టరేట్ ఏ.ఓ విశ్వ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# గ్రీనరీ పనుల ఏర్పాటు పై దృష్టి సారించండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: నగరం లో పూర్తి స్థాయి లో గ్రీనరీ పనుల ఏర్పాటు పై దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో వివిధ విభాగాల అభివృద్ధి పనుల సమీక్ష పై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని సెంట్రల్ మీడియం పనులు, పార్క్ లతో పాటు ఇతర గ్రీనరీ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంజనీరింగ్ సంబంధిత పనులలో భాగం గా టెండర్లు, అగ్రిమెంట్ లు పూర్తి చేసి ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకొని మాట్లాడుతూ టెండర్లు పూర్తి అయిన పనులకు సంబంధించి వెంటనే పనులు మొదలు పెట్టాలని టెండర్లు పూర్తి కానీ పనులకు వెంటనే టెండర్లు ఆహ్వానించాలని పేర్కొన్నారు. సెంట్రల్ మీడియన్ లలో దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించి కొత్త గా గ్రీనరీ లేని ప్రాంతాలను గుర్తించి ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ .రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈ ఈ లు రవి కుమార్ ,సంతోష్ బాబు, మాధవి లత ,డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.





## మహా లక్ష్మీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు



హనుమకొండ, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్, శ్రీ భద్రకాళి అమ్మ వారు మహాలక్ష్మీ మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు గురువారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించి పిమ్మట



అర్చకులు అమ్మ వారిని మహాలక్ష్మీ గా అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఉదయం అమ్మ వారిని సూర్య ప్రభ వాహనం మీద సాయంకాలం హంస వాహనం మీద ఊరేగింపు జరిపారు. ఉదయం సూర్య ప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై బ్రహ్మీమాతగాఅమ్మవారిని అలంకరించి ఊరేగించారు.

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజినీర్

### జనగామలో డీఈఓ ఆఫీస్ లో ఇంజనీరు గా విధులు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్) : జనగామ జిల్లా విద్యాశాఖ పరిధిలో ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ లంచం డిమాండ్ చేసి గురువారం ఏసీబీకి చిక్కారు. కొడకండ్లలో స్కూల్ భవనం బిల్లుల మంజూరు కోసం రూ. 18వేలు లంచం అడిగి.. నేడు రూ.8వేలు తీసుకుంటుండగా అసిస్టెంట్ ఇంజినీర్ రమేశ్ ఏసీబీ కి పట్టుబడ్డారు. గతంలో రూ.10వేలు తీసుకున్నట్లు సమాచారం. జనగామ డీఈవో ఆఫీస్ లో పొరుగు సేవల ఉద్యోగిగా సామల రమేష్ పని చేస్తున్నాడు.

# ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇల్లు



మొదటి పేజీ తరువాయి..

మారుపాటి సుధా అశోక్ రెడ్డి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం తో ఇల్లు లేక పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కోటి అమలు చేస్తున్నారన్నారు. పేదలకు కావాల్సిన ఇల్లు, కడుపు నిండా తినడానికి సన్నబియ్యంతో పాటు అర్హులందరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా అందజేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం





మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో 69 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కొత్తపల్లి (సాయి నగర్) గ్రామంలో పూర్తయిన జాతీయ రహదారి పై సెంట్రల్ లైటింగ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్నేహ శబరిష్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, డిప్యూటీ తహసిల్దార్ సూర్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, నాయకులు కొలుగూరి రాజు, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, మంగ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ పి నాయకులు

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి రూరల్ గ్రామాలైన కమలాపూర్ గొల్ల బుద్ధారం దూదేకులపల్లిలో గిరిజనుల తీజ్ పండుగ వేడుకల్లో గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలతో మమేకమై వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం గిరిజనులతో కలిసి నృత్యాలు చేసి పండుగ విశిష్టతను తెలుసుకున్నారు. యువతీ





యువకులు వారు కోరుకునే మంచి భర్త భార్య మంచి భవిష్యత్తు ఉండాలని 9 రోజుల ఈ పండగ అత్యంత నియమ నిష్ఠలతో చేసుకుంటారని రవి పటేల్ అన్నారు. అందరి ఆకాంక్షలు నెరవేరాలని వారి కుటుంబాలకు ఉపాధి పంట ఆరోగ్యాభివృద్ధి చేకూరాలని రవి పటేల్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సమ్మయ్య ప్రణీత్ శ్రీను రాంబాబు శ్రీకాంత్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట లతో పాటు ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు అందించాలి




## లబ్ది దారులకు జాప్యం లేకుండా చూడాలి

### బ్యాంకర్ల సమావేశంలోభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్:పంట లతో పాటు ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు అందించాలని రుణ లక్ష్యసా ధనకు సమన్వయం అవసరమని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బ్యాంకర్లు, అధి కారులతో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1221.72 కోట్లు కాగా అందులో 136.74 కోట్లు రుణ లక్ష్యం సాధించారన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, ఎడ్యుకేషన్, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్దిదారులకు ఎ లాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు.ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులతో తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో రైతు వేదికలు ఉన్నాయని ప్రతినెల సమావేశాలు నిర్వహించి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలని అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో వీధి వ్యాపారులకు రుణాలు సకాలంలో ఇవ్వాలన్నారు. ఇదేవి ధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ ఇదే దిశగా రుణాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించా లన్నారు. విద్యారుణాలు అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళాశక్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సి ఎస్ సి సెంటర్స్ ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రుణాలు పొందిన లబ్దిదారులకు అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం, జిల్లా అధికారులు, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

### గుర్తు తెలియని వ్యక్తులు ఉరిబిగించి హత్య చేసినట్లు అనుమానం...?

### ఆ ఇంట్లో కలకలం రేపుతున్న చిన్నారుల వరుస మరణాలు





కేసముద్రం,సెప్టెంబర్ 25: గుర్తుతెలియని వ్యక్తులు మనీష్ కుమార్ (6) అనే బాలుడికి ఉరిబిగించి హత్య చేసిన హృదయ విధారకరమైన సంఘటన మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. మృతుని బంధువుల కథనం ప్రకారం వివరాలలోకి వెళితే.. పందుల శిరీష ఉపేందర్ దంపతులకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు మనీష్ కుమార్ బుధవారం సాయంత్రం సుమారు 5.00గంటల సమయంలో రాసుకొని నిద్ర వస్తుందని పడుకున్నాడు.మృతుని తల్లి శిరీష ఇంటి వద్ద పనిచేసుకొని, నిద్రిస్తున్న కుమారుడిని చూసి, బతుకమ్మ ఆడుకునేందు కు వెళ్ళింది. ప్రతిరోజు బతుకమ్మ ఆట వద్దకు వచ్చే మనీష్ కుమార్ బుధవారం రాకపోవడం తో మనీష్ ఎందుకు రాలేదని శిరీషను ఆమె బంధువులు అడగగా మనీష్ రాసుకొని పడుకున్నాడని తెలిపి ఆటలో నిమగ్నం అయింది. శిరీష అత్త మంగమ్మ కొంత సమయం తర్వాత ఇంటికి వెళ్లి నిద్రిస్తున్న మనీష్ కుమార్ చూడగా అతనిలో చలనం లేకపోవడాన్ని గమనించింది.వెంటనే భయాందోళన చెందిన మంగమ్మ బాబుకు ఫిట్స్ వచ్చిందేమోనని భయపడి కేకలు వేయగా మనీష్ తల్లి శిరీషతో పాటు బంధువులు వచ్చి మనీష్ ను చూడగా అతని గొంతుకు ఉరిబిగించి ఉన్న ఆనవాళ్లను గమనించారు.దీంతో లబోదిబోమంటూ చికిత్స నిమిత్తం బాలుడు మనీష్ ను స్థానిక ఆర్ఎంపీ వైద్యుని వద్దకు తీసుకువెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కాగా ఇదే ఇంట్లో జనవరి 15వ, తేదీన ఏడాదిన్నర వయసుగల చిన్న కుమారుడు నిహాల్ నీటి సంపులో పడి మృతి చెందాడు. అదేవిధంగా రెండు నెలల క్రితం ఇదే బాలుడు మనీష్ కుమార్ పై హత్యాయత్నం జరిగింది. అయితే ఆ ఇంట్లో చిన్నారుల వరుస మరణాల వెనుక మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. కాగా అప్పటివరకు తమ కళ్ళ ముందు రాసుకొని నిద్రించిన మనీష్ కుమార్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఉరిబిగించి హత్య చేయడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించడంతోపాటు మనీష్ కుమార్ అనుమానాస్పద మృతి విషయమై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు.

# ఘనంగా కాత్యాయని దేవి అవతారం





వెంకటాపురం నూగూరుసెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రజక బజారులో వేంచేసి ఉన్న దేవి శరన్న వరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటు న్నారు మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలలో దుర్గ మాత కి పెండ్యాల రాంబాబు రాణి దంపతుల చేతుల మీదుగా వేదపండితులు సుబ్బయ్య అర్చకులు వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది నాలుగవ రోజు అమ్మవారు కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు ఆ దుర్గామాత ఆశీస్సులతో గ్రామాలన్నీ పాడి పంటలతో పచ్చని పంట పొలాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దుర్గాదేవిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎటువంటి ఆటంకములు కలగకుండా భవాని కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకూసం సాంబశివరావు సోమయ్య సద్ద నవు నరసింహ చారి కల్లూరు సురేష్ కూసం మహేష్ నాగరాజు మహేష్ కొండపర్తి గణేష్ పోలోజు రాజేంద్రప్రసాద్ చంద్రకళ పోలిన శివ రాచకొండ రాము నెహ్రూ బెజ్జని సత్తిబాబు గండేపల్లి సతీష్ గుర్రం పుల్లారావు కొండపర్తి సాయి కల్లూరి జాను కొండపర్తి శివకృష్ణ కల్లూరి భాను రాముల రాంబాబు కంటేం ముత్యయ్య సర్వీస్ రాజేష్ కొండపర్తి లక్ష్మణ్ సాయి కల్లూరి శ్యాము కొండపర్తి సాయి కల్లూరు గణేష్ కొండపర్తి వెంకటేష్ కల్లూరు సర్వీస్ కంటెం రాజశేఖర్ కంటేం అశోక్ కొండపర్తి రామ సాయి తుమ్మ సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రూ. 4.29 కోట్ల వ్యయంతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



ఎల్కతుర్తి రూరల్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు. బాసర ఐఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాలవల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు. వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయ న్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగా వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.







## సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా

# వైద్యం అందించాలి

**ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**ప్రజలకు, వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ**








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): వైద్యం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని క్యాజువాలిటీ, ఏఎంసీ, ఐసీయూ, గైనకాలజీ, జనరల్ మెడికల్ వార్డ్, అన్ని వార్డులు తిరుగుతూ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించారు.పరిసరాలు వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్, విష జ్వరాలు,తదితర వైద్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చే వారికి వెంట వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారిని అడ్మిట్ చేసి వైద్య సేవలు అందించాలన్నారు.ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన ఆసుపత్రి వద్ద నిత్యం అవుట్ పోస్ట్ సిబ్బంది ఉండాలని, ప్రజలకు, వైద్యులకు రక్షణగా పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సిబ్బందికి హాస్పిటల్ వద్ద తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ తగు సూచనలు చేశారు. హాస్పిటల్లో పేషెంట్ల సహాయకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.హాస్పిటల్లో తీసుకుంటున్న చర్యల గురించి (ఇన్చార్జి) సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. కలెక్టర్, ఎస్పీల వెంట (ఇన్చార్జి) సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్, వార్డుల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# డివిజన్ లలో వేగవంతంగా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలి

నగర మేయర్ గుండు సుధారాణి

ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' ప్రోగ్రాం లో పాల్గొన్న మేయర్ కమిషనర్

వీధులు ఊడ్చి చెత్త తొలగించిన మేయర్ కమిషనర్

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: డివిజన్ లలో వేగవంతం గా లెగసీ వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం (సెప్టెంబర్ 25) సందర్భం గా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధి ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నె మూల గణపతి ఆలయ ప్రాంతం లో నిర్వహించిన 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' ప్రోగ్రాం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వీధులను ఊడ్చి చెత్తను ఎత్తడం జరిగింది. ఈ సందర్భం గా చెత్త తొలగింపు పై చేపట్టిన అవగాహన ర్యాలీ లో మేయర్ కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమం 2017 నుండి కొనసాగుతుందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఒక ప్రాంతం లో ఏడు రోజుల కంటే ఎక్కువ కాలం పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాన్ని అందం గా తీర్చి దిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. వార్డులలో గార్బేజ్ వల్ణరేబుల్ పాయింట్స్( జీ వి పి) లను శుభ్రం చేసుకోవడంతో పాటు మళ్ళీ ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చూడడం స్వచ్ఛతాహి సేవా ప్రధాన ఉద్దేశం అని ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమ నిర్వహణ లో భాగం గా పారిశుధ్య, అర్బన్ మలేరియా,డి ఆర్ సి సి సిబ్బంది పాల్గొని ఆరు నెలలుగా పేరుకుపోయిన లెగసి వ్యర్థాలను గుర్తించి తొలగించడం జరిగిందని తెలిపారు. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు అక్కడ మొక్కలునాటడం( ప్లాంటేషన్)జరుగుతుందని కేవలం ఈ కార్యక్రమాలే కాకుండా సఫాయి మిత్రల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ క్యాంపు ఏర్పాటు తో పాటు జనసంచారం ఉండే ప్రాంతాలైన పార్కులు ఆలయాలు హాస్టల్ లలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతాలను శుభ్రంగా చేయాలని అన్నారు. జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఏమైనా సభలు సమావేశాలు శుభకార్యాలు ఫంక్షన్ లు జరిగినప్పుడు సింగిల్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా చూడడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా సేకరించి తడి చెత్తతో కంపోస్ట్ ఎరువును తయారు చేయడమే కాకుండా పొడి చెత్తను రీసైక్లింగ్ కు పంపించడంతో పాటు ఆయా డివిజన్లో ఉండే ఎన్జీవోలు స్థానిక కాలనీ అసోసియేషన్లు స్వయం సహాయక మహిళా బృందాలు అందరిని భాగస్వాములను చేస్తూ నగర పరిశుభ్రతకు దోహదం చేయాలని మేయర్ అన్నారు. ఈ సందర్భం గా నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ లో మేయర్ కమిషనర్ లు పాల్గొన్నారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు హెల్త్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం



వర్ధన్నపేట సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మోడీ ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానంలో సంస్కరణల పేరుతో తీసుకు వచ్చిన మార్పులు పేద మధ్యతరగతి వర్గానికి ఉపయోగపడదని ఇది మోడీ ప్రభుత్వ మోసకారిత నమని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకట య్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం లు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ జీఎస్టీ పన్నుల విధానంలో తీసుకొచ్చిన మార్పు గురించి మోడీ ప్రభుత్వం సంకలు కొట్టుకుంటుందని, గత 7 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ విధానం వల్ల దేశంలోని పెట్టుబడి దారులు , సామ్రాజవాదులే లాభ పడ్డారన్నారు. దేశ ప్రజల లక్షల కోట్ల రూపాయలు సొమ్మును, పన్నుల రూపేణా దారా దత్తం చేసింది మోడీ ప్రభుత్వం కాదని వారు విమర్శించారు. ఇప్పటి వరకు సామాన్య ప్రజలు కొనుగోలు చేసే నిత్యావసర సరుకుల ధరలు తగ్గలేదన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ పన్నుల విధానం తన ఆధీనంలో ఉంచుకొని రాష్ట్రాలను బిచ్చగాళ్లగా మార్చిందన్నారు.రాష్ట్రా ప్రభుత్వాలు పన్నుల వసూళ్లలో తమకు ఉండే అధికారాలు కోల్పోయా యన్నారు .మోడీ ప్రభుత్వం ఏక కేంద్ర విధానాలను అమలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్ఫూర్తి నీ దెబ్బ తీస్తుందన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోషాల వెంకన్నగౌడ్, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్, మండల సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిదుముళ్ళ భాస్కర్ లు పాల్గొన్నారు.



## దుర్గామాతకు ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

గణపురం రూరల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో దుర్గామా తకు గురువారం నాలుగవ రోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు శేషం శేషాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఐత ప్రకాష్ రెడ్డి



మల్హర్,సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం లోని ఎడ్లపల్లి గ్రామ పరిధిలోని జంగిడిపల్లి లో యువజన కాంగ్రెస్ నాయకులు రుద్రవేణ మోహన్ తండ్రి రుద్రవేణ రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా గురువారం రాష్ట్ర ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, భూమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



పరకాల సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : పరకాల పట్టణం లోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించడం జరిగింది, అనంతరం అన్న ప్రసాద వితరణ దాత ముడతనపల్లి రజిత - చేరాలు అన్న ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు,శ్రీకాంత్ ,నిఖిల్,సాయి,రాకేష్,రాజేంద్రప్రసాద్,సత్యం,చరణ్,శివ,రజనీకాంత్,అశోక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్

### మల్లారం వాసిని ఆదుకున్న ముక్తి ఆశ్రమం

### పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్

### గౌరవెల్లి రాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మల్హర్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటు ఉండడం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన గౌరవెల్లి రాజు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో గౌరవెల్లి రాజు మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు



నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. గురువారం రాజు పార్థీవ దేహాన్ని కి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధి పథంలో వికసిత్ భారత్




### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య): అభివృద్ధి పథంలో వికసిత్ భారత్ నడుస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరస్తు ఫంక్షన్ హాలులో బీజేపీ నియోజకవర్గస్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయ రామారావు,జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల ఉపయోగాలు దేశ ప్రజలకు అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గంలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ఈ రోజు స్టేషన్ ఘనపూర్ మిన్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో నిర్వహించడం జరుగుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి అన్ని వ్యాపార ఆర్థిక రంగాలలో తీసుకు వచ్చినటువంటి ఈ యొక్క జిఎస్టి సంస్కరణలను దేశ ప్రజలకు ఉపయోగ పడతాయని అన్నారు. భారతదేశంపై అమెరికా సుంకాలతో ఆర్థిక దాడులు చేస్తున్న కూడా దీటుగా మేకిన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా ద్వారా సమృద్ధి పథంలో వికసిత్ భారత్ నడుస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలను వారి స్థితిగతులను దృష్టిలో పెట్టుకునే భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గుదల సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇది దేశంలోనే మునుపెన్నడూ లేనటువంటి విప్లవాత్మక మార్పులకు ఆర్థిక బాటలు వేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ మంత్రివర్యులు గుండె విజయ రామారావు మాట్లాడుతూ భారతదేశం భవిష్యత్తు తరాలు ప్రపంచంలోనే అగ్రగామిగా వెలగొందడం కోసం నెక్స్ట్ జెన్ జీఎస్టీ పథకం ద్వారా భారత ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నియోజకవర్గం తరుపున ఎక్కువ కాలం పదవులను అనుభవించి ఈరోజు కో పార్టీకి మారిన కడియం శ్రీహరి తను ఏ పార్టీలో ఉన్నాడో తెలియని అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని ఎద్దేవా చేశారు.పార్టీలు మారి కండువలు కప్పుకున్న ఎమ్మెల్యేలను తన ఉనికి కాపాడుకోవడం కోసం కోసం నైతిక విలువలను తాకట్టు పెట్టి కుటుంబ భజన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ పదవికి అనర్హుడని అన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్, జఫర్గడ్ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్ గౌడ్, చిల్పూరు మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, లింగాల గణపురం మండల అధ్యక్షుడు సంపత్, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడు వేణు, ధర్మసాగర్ మండల అధ్యక్షుడు కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రడపాక ప్రదీప్, రాష్ట్ర జిల్లా మండలా స్థాయి వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాలుగవ రోజు ఘనంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



గణపురం రూరల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు గురువారం దుర్గామాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దుర్గామాత కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

## దుర్గామాతకు ఘనంగా పూజలు

### నవదుర్గ వైభవంలో మహాలక్ష్మి అవతారం



గణపురం,రూరల్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర ఆలయం లొ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు గురువారం నవ దుర్గా మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు లంక కిషన్ శర్మ పూజలో పాల్గొన్న దంపతులతో శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజ అభిషేకాలు నిర్వహించినట్లు నిర్వాహకులు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్ వేడుకలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్/గణపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: సంస్కృతి సాంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతికగా నిలుస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి



మండలం కమలాపూర్, గొల్లబుద్దారం, దూదేకులపల్లి, గణపురం మండలం కొంధూరు పల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు కమలాపూర్ గ్రామంలో లక్ష్మీ దేవర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై వేడుకల్లో పాల్గొన్నారు.





# ఏడుగురిని కాపాడిన ఎన్డీఆర్ఆఫ్ సిబ్బంది



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో భారీ వర్షం గత 2రోజులుగా కురుస్తుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే వాగు అవతల చిక్కుకున్న ఏడుగురు కాపరులను పోలీసులు, ఎన్డీఆర్ఆఫ్ సిబ్బంది కాపాడిన ఘటన కన్నాయిగూడెం మండలంలో రాత్రి 9గంటల సమయంలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవా, మనోజ్, దివ్య, లక్ష్మి, అడుమమ్మ, సంజీవ, నరేష్ పశువులను కాస్తూ సమీపంలోని హనుమంతుని వాగు దాటి వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో వాగు ఉధృతి పెరగడంతో అక్కడే చిక్కుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ వెంకటేష్ మరియు మండల తహసీల్దార్ సర్వర్ హుటాహుటిన సమాచారాన్ని ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు సమాచారం ఇవ్వడం జరిగింది... జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు ఎన్డీఆర్ఆఫ్ సిబ్బంది స్పీడ్ బోట్ సహాయంతో సంఘటన స్థలానికి చేరుకొని వాగులో చిక్కుకున్న వారిని క్షేమంగా కాపాడడం జరిగింది.







# మౌనికను అభినందించిన మల్లంపల్లి సాధన సమితి అధ్యక్షులు



జెడి మల్లంపల్లి, సెప్టెంబరు 25 (మేజర్ న్యూస్ సూర్య): గ్రూప్ వన్ లో సీటు సాధించుకొని డిఎస్పీగా పోస్టింగ్ తగ్గించుకున్న మౌనికను మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అభినందించారు. గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ మౌనిక తల్లి దండ్రుల జన్మ సార్ధక మయ్యేలా, ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి కలిగేలా మౌనిక నిరుపేద స్థాయి నుండి అత్యున్నత స్థాయికి చేరడం వెనుక ఆమె కష్టం శ్రమ ఉన్నాయని తెలిపారు. మౌనిక విజయంతో మల్లంపల్లి గర్వపడేలా, డబ్బు కంటే-కృషి గొప్పదనేలా పేదరికపు ఒడి ఉప్పొంగేలా తనకు తానే ఒక ఆయుధమై అకుంటిత దీక్షతో మౌనిక సాధించిన తీరు మమ్మల్ని మురిసిపోయేలా చేస్తుందన్నారు. ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిన మౌనిక కృషి అభినందనీయమని కొనియాడారు.

# ఘనంగా కూతురు రాజు జన్మదిన వేడుకలు



గీసుగొండ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ జిల్లా కార్యదర్శి కుతూరు రాజు జన్మదిన వేడుకలు బీజేపీ రాష్ట్ర నాయకులు డా.కాళీ ప్రసాద్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూతురు రాజుకు డా.కాళీ ప్రసాద్ రావ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డా.కాళీ ప్రసాద్ మాట్లాడుతూ కుతూరు రాజు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ,గీసుగొండ మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో గీసుగొండ,సంగెం అధ్యక్షులు కొంగర రవి,దామెరుప్పుల చంద్రమౌళి,రెండు మండలాల ప్రధాన కార్యదర్శులు ,కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు,మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాజవరం విద్యార్థినీ



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 14 న స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోనిచాగల్లు గ్రామంలో జరిగిన జిల్లా స్థాయిసబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో చిల్పూర్ మండలం రాజవరం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న జె. అక్షిత మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఏంపికైనట్లు జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తోటకూరి గట్టయ్య, జిల్లా అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్, పీఈటి అన్నెపు కుమార్ గురువారం తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26,27,28 తేదీలలో నిజామాబాద్ జిల్లా ముప్కల్ లో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొంటారాని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఏంపికైన అక్షితను రాజవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, చిల్పూర్ మండల ఎంఈవో గోవర్ధన్,ఎఫ్ఏసి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీదేవి,సౌరీలా, కిషన్ కుమార్,పద్మాదేవి, సోమేశ్వర్, స్వర్ణలత, నిర్మల అభినందించారు.



## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మల్హార్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ హనుమత్సహిత రాజరాజేశ్వరీ పంచాయతన దేవాలయంలో, గాదంపల్లి గ్రామంలోని శ్రీ హనుమత్సహిత శివ పంచాయతన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగవ రోజున శ్రీ కాత్యాయని దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పాయసం, వడపప్పు పానకం సమర్పించి లోకకళ్యాణార్థం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, చుట్టూ పక్కల గ్రామల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాత్యాయిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గ మాత



రాయపర్తి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం కాత్యాయని దేవి అవతారంలో దుర్గ మాత భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాలలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో దుర్గామాత కొలువు తీరగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దుర్గామాత దీవెనలు పొందారు మండలంలోని బురహానుపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు సూదుల నిఖిల్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజ హోమం నిర్వహించారు దుర్గామాత మండపాల ముందు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు వేస్తూ సంబరాలు జరుపుకుంటూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు.

## బాధిత కుటుంబానికి ఫాక్స్ చైర్మన్ పరామర్శ



మల్హార్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన దాసరి రాముల తండ్రి దాసరి రాజయ్య గత ఏడాది మృతి చెందగా గురువారం జరిగిన సంవత్సరిక కార్యక్రమానికి ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య హజరై మృతిని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ రాజు నాయక్, నాయకులు బండారి నర్సింగరావు, అడువాల మహేష్, కాంగ్రెస్ పార్టీ అడువాలపల్లి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్ తాడిచెర్ల మాజీ వార్డు సభ్యులు ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం**

**ప్రధానమంత్రి మోడీ విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు**

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



వర్ధన్నపేట సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోనే దేశ ప్రగతి, పేద ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు భారమైన జీఎస్టీ పన్నును నాలుగు స్లాబులుగా ఉన్నదాన్ని తగ్గి రెండు స్లాబుల కిందికి తీసుకువచ్చి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టే విధంగా ఆటోమొబైల్ పరిశ్రమలు ఫార్మా కంపెనీల లాభాలను తగ్గించి జీఎస్టిని తగ్గించడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందని ఆలోచించి జీఎస్టి తగ్గిస్తే దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. లేనిపోని మాటలు చెప్పి దొంగ హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేక జనాల్లోకి పోయే ముఖం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి ని విమర్శించడం తగదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామన్న హామీ ఇప్పటివరకు దరిదాపుల్లో కనపడడం లేదని గ్యాస్ సిలిండర్ రూ.500 రూపాయలకు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు హామీని నెరవేర్చిన దిశగా వెళ్లలేదని ఆసరా పింఛన్లు డబల్ చేసి ఇస్తామని మోసం చేసి ఓట్లు ఎంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు మూసుకుపోయాయా అని ప్రశ్నించారు. వికలాంగులకు రూ.6000 రూపాయలు పెన్షన్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ మళ్ళీ మాయమాటలు చెబుతూ ప్రజల్ని మోసం చేయాలని చూస్తుందని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

# ఈనెల 27 న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ ముద్దుబిడ్డ పద్మశాలి కుల బాంధవుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం వదులుకొని పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 27న జయశంకర్ భూపా లపల్లి జిల్లా కేంద్రంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్ అడ్డగట్ల శ్రీధర్, గూట్ల తిరుపతి, ఇప్పకా యల నరసయ్య ఆధ్వర్యం లో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లాలోని 12 మండలాలకు చెందిన పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ఆది కర్మయోగి సేవా కేంద్రాల ప్రారంభం



కాటారం, సెప్టెంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం మేడిపల్లి గ్రామంలో ఆది కర్మయోగి సేవా కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జి ప్రేమ్ చందా మీనా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం 10.5 కోట్ల మంది గిరిజన లక్ష్యంగా చేసుకొని, 20 లక్షల మంది కార్యకర్తల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధి వేగవంతం చేస్తుందని ఆమె తెలిపారు. గ్రామీణ స్థాయిలో సేవలను మెరుగుపరచడం, గిరిజన సంస్కృతిని సంరక్షించడం, స్థానిక ప్రజలు పాల్గొనాలని ప్రోత్సహించడమే పథకం ముఖ్య లక్షణం అన్నారు. ఈ సేవ కేంద్రంలో సమస్యలు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తద్వారా సమస్యల పరిష్కారం సత్వరంగా జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 2న జరిగే గ్రామసభలో విలేజి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో వసంతరావు, ఎస్ ఓ రాజ్ కుమార్, బ్లాక్ మాస్టర్ ట్రైన్ అండ్ బ్లాక్ ఇన్చార్జ్ ముత్యాల చంద్రశేఖర్, మహాదేవపూర్ బ్లాకు ఇంచార్జ్ బండావత్ సరిత, జిల్లా ఇన్చార్జి డి ఎం టి శ్రీహరి, మిషన్ భగీరథ డి ఈ రమేష్, మహ ముత్తారం ఇంచార్జ్ బీఎంటి అజ్మీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ వేడుకలు



మహబూబాబాద్, మేజర్ న్యూస్ సూర్య బయ్యారం సెప్టెంబర్ 25.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాయి దత్త(హర్ష) ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు కళాశాల కరస్పాండెంట్ ముద్ద మల్లేష్ అధ్యక్షతన కళాశాల ప్రిన్సిపాల్ రచ్చ చంద్రమౌళి ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని, పూలతో అద్భుతంగా బతుకమ్మలను పేర్చి తమ సాంస్కృతిక వైభవాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ముద్ద మల్లేష్ మాట్లాడుతూ..“తెలంగాణ రాష్ట్ర సాధనలో బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యం ఎంతో గొప్పది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పండుగకు మరింత ప్రాచుర్యం వచ్చింది. బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రజల బతుకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం. ఈ ఉత్సవం ద్వారా విద్యార్థులకు,మన యువతకు తమ మూలాలను గుర్తుచేస్తూ, వారిలో సాంస్కృతిక విలువలను నాటుతుంది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి, రాము, నాగశివ,లావణ్య,సుధారాణి,జ్యోతి,పావని, సోన పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



ఆత్మకూరు సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకాత్మక మానవతావాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిసిన వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి అని కొనియాడారు. అంత్యోదయ అనగా చిట్ట చివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం ఈ అంత్యోదయ విధానాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది. సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనేదానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతామూర్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని ఆ మహనీయుని జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కోకన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పీసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు బూర దశరథం ,కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్ ,భయ్యా బిక్షపతి, గుండెబోయిన రఘుపతి, టెంకురాల రామారావు, పెరుమాండ్ల కోర్నేలు, బరుపట్ల శ్రీశైలం ,కోగిల కొమరయ్య కుక్కల రమేష్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బానోత్ బాలు నాయక్ పార్థివదేహానికి నివాళులు

### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ దేవరుప్పుల మండల పార్టీ యూత్ విభాగం మండల అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ తాత బానోత్ బాలు నాయక్ మరణించగా గురువారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు ఏఎంసి మాజీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరిబాబు మేకపోతుల నర్సింహులు పానుగంటి కృష్ణ రచ్చ ఎల్లప్ప రాపాక రోషాలు ఎడ్ల రవి పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జీ తెలుగు అచీవర్స్ అవార్డు అందుకున్న నాళ్ళ వీరన్న

### - అవార్డు అందజేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సీఆర్ఐ పంప్స్ డీలర్ ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ అధినేత నాళ్ళ వీరన్న జీ తెలుగు అచీవర్స్ అవార్డును మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా హైదరాబాద్ లో వేధిక కన్వెన్షల్లో బుధవారం రాత్రి అందుకున్నారు. జిల్లా కేంద్రంగా ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ వినియోగదారులసేవలో నాలుగు దశబ్దాలకు పైగా సేవలు అందించి, వ్యాపారమే కాకుండా ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా జీ తెలుగు ఆధ్వర్యంలో సామాజిక సేవ కింద అచీవర్స్ అవార్డుని అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వీరన్నతో పాటు రచయిత, సినీ నటుడు తనికెళ్ళ భరణి, ఏఐజి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్రెడ్డి, మోగా సుధారెడ్డి, సినీ డైరెక్టర్ హరీశ్ శంకర్, గాయని మంగ్లీ, మాలవత్ పూర్ణలు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా మాజీ మంత్రి, ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నాళ్ల వీరన్న మాట్లాడుతూ అచీవర్స్ అవార్డు ప్రకటించిన జీ తెలుగు యాజమాన్యానికి, తమ వ్యాపారంలో సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్న మిత్రులకు, రైతులకు, మెకానిక్ సోదరులకు ధన్యావాదాలు తెలిపారు.

## లైటింగ్ సామాగ్రిని అందించిన నవీన్



గూడూరు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ గూడూరు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): గురువారం రోజున మండలంలోని మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ నవీన్ నాయక్ గ్రామంలో వీధి దీపాల సమస్య అతి తీవ్రంగా ఉండడంతో తక్షణం స్పందిస్తూ రాబోవు రోజుల్లో సద్దుల బతుకమ్మ దసరా. దీపావళి పండగలు ఉన్నందున గ్రామంలో వీధి దీపాల సమస్యను పరిష్కరించడానికి గ్రామానికి ఒక ముందు వరుసలో ఉండి నేనున్నానంటూ 50 (గోల్డు మెడల్) బల్బులను మరియు 50 హెూల్డర్లను ఒక వైరు బెండ టేపులను గ్రామ సిబ్బందికి అందించారు.

# జీఎస్టీ సంస్కరణలతో పేదల జీవితాల్లో వెలుగులు




## - భాగాల నవీన్ రెడ్డి

పాలకుర్తి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలకేంద్రంలోని స్థానిక సోమేశ్వర ఫంక్షన్ హాల్ నందు నెక్స్ట్ జన్ జీఎస్టీ ప్రచార అభియాన్ నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సును పాలకుర్తి మండల బిజేపీ శ్రేణులు నిర్వహించారు. ఈసమావేశానికి బీజేపీ పాలకుర్తి మండల అద్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షత వహించగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు జీఎస్టీ లో సమూల మార్పులు తెచ్చి పన్ను స్లాబ్స్ తగ్గించి పేదలు, మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారని, ఈ నెక్స్ట్ జన్ జీఎస్టీ సంస్కరణల వల్ల పేదల జీవితాల్లో వెలుగులు నింపి అందరికీ దసరా దీపావళి పండగల నేపథ్యంలో కానుకగా మోడీ గారు సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు అని, దేశ స్వాతంత్ర్య అనంతరం నుంచి ఇప్పటి వరకూ దేశంలో 90శాతం ప్రజలు ఉపయోగించే వస్తువులపై పన్నులను తగ్గించడం ఇదే తొలిసారి అని, ఆ ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వానికి దక్కింది అని , జీఎస్టీ స్లాబ్ తగ్గించిన విషయాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రతీ కార్యకర్త కష్ట పడి పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,, జిల్లా నాయకులు వడ్లకొండ రవి, శ్రీనివాస్ నాయక్, ముంజాల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్, పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, భాస్కరా చారి, బస్వ భాస్కర్, నర్సింహా చారి, దేవరాజు, సోమేశ్వర్, ఈర్ల రాజు, లకావత్ రవి, గోనే అమరేందర్, గణేష్, నవీన్, సందీప్, శ్రీనాథ్, బెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకాత్మత మానవతా వాదం సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

## - బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్




దంతాలపల్లి, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం జన్ సంఘ్ పూర్వ అధ్యక్షులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించి,జయంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత,నేటి యువతకు ఆదర్శ నేత,ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతకర్త జన సంఘ్ పూర్వ అధ్యక్షుడు పండిత్ దీందాయ ఉపాధ్యాయ అన్నారు. హిందూ సమాజానికి ఆత్మవిశ్వాసం నింపిన తాత్విక దీప్తి...అంత్యోదయ సిద్ధాంతంలో చిట్ట చివరి వ్యక్తి అభ్యున్నతికి మార్గం చూపిన మహనీయుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అన్నారు. సమగ్ర మానవతా వాదంతో భారతీయులకు నూతన దిశను చూపిన చింతనశీలి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అన్నారు. నిరంతర అధ్యయనశీలి, కర్మయోగి, తత్వవేత్త అని ఆయనను కొనియాడారు. అనంతరం (ఏక్ పెట్ మా కే నామ్) అమ్మ పేరిట చెట్టు కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలలో బిజెపి దంతాలపల్లి మండల అధ్యక్షులు భరత్ గౌడ్, నియోజకవర్గ నాయకులు దాసరి మురళి, కారు పోతుల ఉప్పలయ్య, స రెడ్డి రాణి రెడ్డి, ఉమేష్, నరేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు 1,50,000 అందజేసిన కొమ్మాలు నాయక్



గూడూరు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ దసరా పండుగ వేడుకలను నిర్వహించే హిందూ ఉత్సవ కమిటీ బాధ్యులు పింగిలి శ్రీనివాస్ కు 1.50.000వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్,గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాజేందర్ నాయకులు, రాసమల్ల రాములు, పొన్నం వెంకన్న,డాక్టర్ ఓర్స్ రాజేందర్, టౌన్ కార్యదర్శి సూర శ్రీను,తంగళ్ళపల్లి సునీల్,కుంచపు సాంబయ్య,నగేల్లి వీరస్వామి,కాంగ్రెస్ నాయకులు షాజహాన్. పాల్గొన్నారు

# దుర్గామాత సన్నిధిలో వైభవంగా "చండీహెూమం"



పాలకుర్తి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని శాంతినగర్, క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత అమ్మవారి మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా (నాలుగవ రోజు) గురువారం అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో ' మహాచండీ హెూమం' ను వేద మంత్రోచ్ఛరణలకి మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హెూమంలో



పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు "ఖాత్యాయని" రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బొద్దున సందీప్,ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, సభ్యులు బండి యాకన్న, బండి కిరణ్, పెనుగొండ సోమేశ్వర్, చిట్యాల మధు, చిట్యాలరాకేష్, శోభన్‌బాబు, తదితరులున్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

## - జగన్మాతకు 11 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరణ





కేసముద్రం,సెప్టెంబర్ 25: కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి గ్రామంలో అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సత్తయ్య గౌడ్,గంగోత్రి సంఘం అధ్యక్షురాలు తీగల సునీత,మహిళా సోదరీ మణులు,కమిటీ సభ్యులతో కలిసి గురువారం గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ దేవీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.సమ్మయ్య గౌడ్ విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా పదకొండు రోజులకు 11 పట్టు వస్త్రాలు బహు కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ దుర్గామాత ప్రత్యేక పూజలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు జగన్మాతకు, కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు చెప్పారు.ఆ తల్లి తాళ్లపూసపల్లి గ్రామ ప్రజలను, యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, పాడి పంటలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని, వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చేలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్ గౌడ్, రాజు,హరీష్, రాజేష్, విజయ్, మధుకర్, సంతోష్, రాజేష్, నరేందర్,సురేష్, అనుదీప్,సురేష్, ప్రభాకం ,రమేష్,సాయి, హరీష్, బాలరాజు సత్యప్రసాద్, మహేష్, యాకన్న,వల్లాల రాజేందర్ గౌడ్,వంగ సురేందర్ గౌడ్, శ్రావణ్,మనోజ్ ,వంశీ పాల్గొన్నారు.

# ఆత్మకూరును సందర్శించిన నగరిగారి ప్రీతం

- దళిత కాలనీలలో సమస్యలపై సమీక్ష
- ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడానికి నేను ఉన్నాను
- టీపీసీసీ సభ్యులు ప్రస్తుత ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం

ఆత్మకూరు సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని దళిత వాడలను టీపీసీసీ సభ్యులు ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం



సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ, పంటకు క్వింటాల్‌కు ?500 బోనస్, దళితవాడల్లో స్ట్రీట్ లైటింగ్ వంటి హామీల అమలు పరిస్థితులను పరిశీలించారు."మీకు ఎలాంటి కష్టం వచ్చినా పెరుమాండ్ల రామకృష్ణ, నత్తి కోర్నెల్, బరుపట్ల కిరిటి ద్వారా నాకు తెలియజేయండి. నేను మీ పక్కన ఉంటాను" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరిటి ఆధ్వర్యంలో దళిత రత్న డా. పెరుమాండ్ల రామకృష్ణ, టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ నత్తి కోర్నెల్, సంగే మహేందర్, నాగెల్లి కిరణ్, కొగిల శ్రీనివాస్, తనుగుల పద్మారావు, కొమ్ముల ప్రభాకర్, తనుగుల శంకర్, బరుపట్ల అయోధ్య, కొగిల మొగిలి, కొమ్ము రమేష్, బరుపట్ల యుగేందర్, కొగిల సారంగపాణి, జన్ను సాంబయ్య, జన్ను కోటి, జన్నారపు కరుణాకర్, నాగెల్లి మధుకర్, కుక్కముడి రవి, బరుపట్ల రమేష్, బరుపట్ల ఎలీషా మరియు ఇతరులు పాల్గొన్నారు.దళిత వాడలలో బతుకమ్మలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

## ఉపాధి హామీ కూలీకి ఈ కేవైసీ తప్పనిసరి

- ఏపీఓ కుమారస్వామి





కొడకండ్ల,సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్క కూలి ఈకేవైసీ చేసు కోవాలి, ఏపిఓ ఎన్ కుమారస్వామి కోరారు.ఇప్పటికి మండలంలో యాక్టివ్ గా పని కొచ్చే మొత్తం కూలీల సంఖ్య 9764 ఉన్నారు. ఇప్పటివరకు 2730 మంది ఈకెవైసీ చేయడం జరిగింది. అన్ని గ్రామాలలో కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు ఈకెవైసీ చేయడం జరుగుతుంది. కావున అందరూ త్వరగా చేయించు కోవాలని కోరడం జరిగింది. గురువారం కడగుట్ట తండాలో ఈకెవైసీ చేస్తున్న విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెరిపెల్లి జ్యోతి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మనస్తాపం చెంది భర్త ఆత్మహత్య



గూడూరు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) భార్యాభర్తల గొడవలు భర్త మన స్థాపన చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కోబల్ తండాలో చోటు చేసుకుంది ఎస్సై బి గిరిధర్ రెడ్డి కథనం ప్రకారం ఈనెల 15వ తేదీన తేదీన కోబల్ తండాకు చెందిన గుగులోతు మంగీలాల్ తండ్రి జగన్ 35 సంవత్సరాలు మంగీలాల్ వారి భార్యాభర్తల మధ్య చిన్న గొడవ జరగడంతో తన భార్య తన పుట్టిల్లు అయిన లైన్ తండాకు వెళ్లగా తాను 17వ తారీఖు ఉదయం 9 గంటలకు వెళ్లి తన భార్యని ఇంటికి రమ్మని అడగగా దానికి తాను పెద్ద మనుషుల మధ్య పంచాయతీ చేసిన తర్వాతనే వస్తాను అని చెప్పడంతో మంగీలాల్ మనస్తాపం చెంది మరిమిట్ల దగ్గరలో పురుగుల మందు తాగగా వెంటనే మంగీలాల్ తమ్ముడు తల్లి కలిసి ప్రభుత్వ ఆసుపత్రి ఎంజీఎం కు తీసుకెళ్లి చికిత్స చేయిస్తుండగా గురువారం ఉదయం మరణించగా మంగీలాల్ మృతి పై మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 25.తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం దసరా ఉత్సవాల సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెవిన్యూ,పంచాయతీ రాజ్ యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.మహిళా సిబ్బంది తాము రూపొందించిన బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆట,పాటలతో సందడి చేశారు.అనంతరం మహిళలతో కలిసి ఇంచార్జ్ ఎంపిడిఓ దైవదినం,తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు.పూలనే పూజించి దేవతలుగా కొలుస్తున్న ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ,మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక చేయూత



కేసముద్రం,సెప్టెంబర్ 25: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దన్నసరి కి చెందిన పట్ల వెంకన్న గత కొద్దిరోజులుగా పక్షవాతం తో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న 1993-94 ఎస్ఎస్సీ బ్యాచ్,తమ గ్రూప్ అధ్యక్షులు నల్లతీగల రవి ఆధ్వర్యంలో గురువారం వెంకన్నను పరామర్శించి రూ.24 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ స్నేహితునికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమం లో1993-94 ఎస్ఎస్సీ బ్యాచ్ కు చెందిన పోతు కంటి వీరభద్ర చారి, బోనగిరి శ్రీధర్,పరాంకుశం శ్రీధర్, మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీనివాస్,వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు పోలేపాక శంకర్,కాలేపాక మహేందర్ ,పాస్టర్ జల్లే యాకాంబరం,పట్ల రవి లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 73వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన బయ్యా నవీన్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 25. జాతీయస్థాయి 73వ సీనియర్ జాతీయ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు బయ్య నవీన్ ఎన్నికైనట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ పోటీలు తమిళనాడు రాష్ట్రంలో ఈనెల 25 నుంచి 29 వరకు జరగనున్నట్లు వారు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,గొల్లగూడెం గ్రామానికి చెందిన బయ్య నవీన్ చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి ఎక్కువ కనబరిచేవారు.బయ్యారం మండలం నుండి బాల్ బ్యాట్మెంటన్ జాతీయస్థాయి పోటీలలో ఎంపిక కావడం పట్ల బయ్యారం సీనియర్ క్రీడాకారులు పట్టాభి రామయ్య, వెంకటేశ్వర్లు, మధుసూదన్ ,ఇతర సీనియర్ క్రీడాకారులు అభినందించారు. ఇంకా మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు అందించాలని కొనియాడారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు వేజెళ్ల సురేష్,బొంతు శ్రీనివాస్ నవీన్ని అభినందించారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



కేసముద్రం,సెప్టెంబర్ 25: ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ మాసంలో భాగంగా గురువారం కేసముద్రం విలేజ్ అంగన్ వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడీ సూపర్వైజర్ దుర్గ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజని, నిర్మల,లలిత, నాగేంద్ర ,వసంత, వెంకటమ్మ,ఆయాలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# కార్మికుల కష్టాలు తీరాలంటే మహబూబాబాద్ లేబర్ కార్యాలయం పరిధిలోకి మార్చాలి

## -ఏఐసీటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి



కేసముద్రం, సెప్టెంబర్ 25: కేసముద్రం మండల కార్మికుల కష్టాలు తీరాలంటే మండలాన్ని మళ్లీ మహబూబాద్ లేబర్ కార్యాలయం పరిధిలోకి చేర్చాలని ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అన్నారు. కేసముద్రం మండలాన్ని మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలోకి మార్చాలని కోరుతూ తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్యకు గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మర్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం మండలంలో భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు సుమారు 5 వేల మంది ఉన్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు, లేబర్ కార్డుల జారీ, పరిహారం క్లెయిమ్ దరఖాస్తుల కోసం తప్పనిసరిగా లేబర్ కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. గతంలో మహబూబాబాద్ లేబర్ ఆఫీస్ పరిధిలో ఉన్నప్పుడు 18 కిలోమీటర్ల దూరంలోనే పనులు పూర్తయ్యేవని తెలిపారు. అయితే ఇప్పుడు తొర్రూరు పరిధిలోకి మార్చడంతో 32 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తోందని, దాంతో ఒకరోజు మొత్తం వృథా అవ్వడమే కాకుండా ఆ రోజు కూలీ కోల్పోతున్నారని తెలిపారు. రోజూవారీ కూలీతో కష్టపడి జీవనోపాధి నెట్టుకొస్తున్న కార్మికులపై ఇది అన్యాయమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా చేరాలంటే సమీపంలోనే కార్యాలయం ఉండాలని అన్నారు. అయితే తొర్రూరుకు వెళ్లి రావడం వల్ల కార్మికులు ప్రయాణ ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేం దుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, వాంకుడోత్ మొగిలి, ఎడ్ల శ్రీను, మాధవి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

## - తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

బచ్చన్నపేట సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ సందర్భంగా సినియర్ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి జండా అకిష్కరించారు. మండల మహాసభకు బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన వహించిగా ఈ సందర్భంగా వ్యవసాయ రంగం సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించని రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 25, 28 తేదీలలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తునప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ. 475, వరికి రూ. 500, కందులుకు రూ. 400, సోయాకు రూ. 450, జొన్నలుకు రూ. 400, మొక్కజొన్న రూ. 330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. కేంద్రం ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకాలను 27.5 నుంచి 16.5 శాతానికి తగ్గించిందని అన్నారు. 2018 మార్చిలో దిగుమతి సుంకాలు దాదాపు 44శాతం ఉండడంతో దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు లభించాయని, ఇప్పుడు సుంకాలు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని దిగుమతి సుంకాలను మళ్ళీ 44 శాతానికి పెంచాలని కోరారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25 వేల కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం రాష్ట్రాల హక్కుగా ఇచ్చిన సహకారాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంటుందని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ విధానాల వలన భవిష్యత్తులో ఉండవని, వ్యాపారులకే రైతులు పత్తిని అమ్మాలలని, కనీస మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధర చెల్లిస్తే ఆ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఎంఎస్పీలో గరిష్టంగా 15 శాతాన్ని కేంద్రం చెల్లిస్తుందని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు నుండి తప్పుకుంటుందని అన్నారు. పత్తి ధరల వ్యత్యాస చెల్లింపుల పథకం (పీడీపీఎస్) రైతులకు నష్టదాయకమని అన్నారు. పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశీయ మార్కెట్లో పత్తి ధర పతనం అవుతుందని అన్నారు. రైతులు మరిన్ని కష్టాలు, అప్పుల పాలవుతారని తెలిపారు. సి2ం50 శాతం కన్నా రూ. 2,365 తక్కువగా కనీస మద్దతు ధర రూ. 7,710 ఉందని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్యా చందు నాయక్, మండల నాయకులు రావుల రవీందర్ రెడ్డి, పొన్నాల రాజవ్వ, కొత్తపల్లి బాలనర్సయ్య బోడపట్ల బాలరాజు, మిల్లపురం ఎల్లయ్య, ముచ్చున్నపల్లి కుమార్ నడిగొట్టు నర్సింహులు, ఉప్పల గాలయ్య, గుడికందుల కనకయ్య, చొక్కం సులోచన, బాదెంగుల బాలరాములు, గజ్వెల్లి రమేష్ పాల్గొన్నారు.




# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్బంగా ఘన నివాళులు

## -బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 25. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి సందర్భంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి రోజున అంత్యోదయ దివస్‌ను పాటించడం జరుగుతుందని ఈ సందర్భంగా అయన అన్నారు. భారతదేశంలో సెప్టెంబర్ 25న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని, ఆయన జీవితం, వారసత్వాన్ని గుర్తుచేసుకునేందుకు అంత్యోదయ దివస్‌ను జరుపు కుంటున్నారని వారు అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తిని ఉద్ధరించడం, ఎవరూ వెనుకబడని సమగ్ర భారతదేశాన్ని సృష్టించడంపై దృష్టి సారించడం అనే దార్శనికత, లక్ష్యాన్ని అంత్యోదయ దివస్ ప్రాముఖ్యత నిస్తుందని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడాలి

## – బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్



లింగాలఘనపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి మొదలు పెట్టుకుంటే జడ్పిటిసి వరకు లింగాల గణపురం మండలంలో గులాబీ జెండా రెపరెపలాడాలని మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలను కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమ కాలం నుండి లింగాల గణపురం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన మండలం లింగాల గణపురం అని ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ , గత బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కొనసాగుతుందని వీళ్లు కొత్తగా వచ్చి చేసింది ఏమి లేదని హెద్దేవా చేశారు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పతనం లింగాల గణపురం మండలం నుంచే ప్రారంభమైందని దానికి నిదర్శనమే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల రుజువు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ టీచర్ల అరెస్ట్



కొడకండ్ల, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) అంగన్వాడీ టీచర్స్, ఆయా లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విన్నూతన రీతిలో ధర్నాలు చేస్తున్న సందర్భంలో ఉమ్మడి వరంగల్ లో, ధర్నాలు చేసి గురువారం రాష్ట్ర రాజధాని లో ధర్నా కార్యక్రమం చేపట్టడంతో ధర్నా కు వేలుతున్న అంగన్వాడీ టీచర్స్ ను ఆయాలను స్థానిక పోలీస్ లు అదుపులో కీ తీసుకున్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

## - బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక
## - ఎంపీడీవో విజయ





దంతాలపల్లి,సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఎంపీడీవో విజయ ఆధ్వర్యంలో సెర్ప్ మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అల్లాద వాతావరణంలో సాగిన బతుకమ్మ వేడుకలు పలువురుని అలరించాయి. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, ఆటా పాటలు పాడారు. సందర్భంగా ఎంపీడీవో విజయం మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత సమైక్యతకు ప్రతీక, ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు. మహిళల సాధికారతకు సమాజంలో వారి పాత్రకు ప్రతీక అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయత పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనమన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి ప్రతిభతో కుటుంబ అభివృద్ధి ఆర్థిక సోవలమ్మనాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

## - తహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక

నర్సింహుల పేట సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా బతకమ్మ సంబరాలు తహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక. గురువారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదవ రోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన పూర్వీకులు మన ప్రాంత సంప్రదాయాన్ని బతికించి బతుకమ్మ సంబరాలను చేసుకునేవారని వారి అడుగుజాడల్లోనే నడుచుకుంటూ ఆడపడుచులు అమ్మగారి ఇంటికి వచ్చి ఆనందంతో ఆడే పండుగే బతుకమ్మ పండగ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ యాకూబ్ పాషా, అంగనవాడి టీచర్స్ ఆయాలు, ఏఎన్ఎంలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







# కాత్యాయిని దేవిగా అమ్మవారి దర్శనం



జనగామ జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య ) : జనగామ పట్టణంలోని 14వ వార్డ్ లో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి మండపంలో దసరా మహోత్సవాలు నాలుగు రోజుకి చేరుకున్నాయి. గురువారం అమ్మవారు కాత్యాయిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి అమ్మవారికి అభిషేకం అర్చన పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవ దుర్గా ఉత్సవ సమితి నిర్వాహకులు గన్ను కార్తీక్, గుగ్గిళ్ళ శ్రీధర్, సామ అనిల్, అసర్ల సుభాష్, తుడి దేవరాజు, సంతోష్ రాజ్,తేజ, అఖిల్, శ్రీకాంత్, నాని, చందు, సందీప్, తదితరులు ఉన్నారు.

# అణగారిన వర్గాల ఆశా జ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం

## - దేశంలోనే వర్గీకరణను అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
## - టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ కుమార్



బచ్చన్నపేట సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్( సూర్య) కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసినందుకుగాను హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎమ్మార్పీఎస్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు అడ్లురి లక్ష్మణ్ మరియు ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతం మరియు టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్సీ విభాగం వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్ వివిధ జిల్లాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అడ్లురి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలోనే ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసిన ఎకైక రాష్టం తెలంగాణ అని అన్నారు. కార్యక్రమాములో తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఆర్డీఓ వెంకన్న



కొడకండ్ల,సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని రేగుల గ్రామంలో సాధాభైనామ దరఖాస్తు పరిశీలన కార్యక్రమంను తనిఖీ చేసారు. ఈసందర్బంగా ఆయన రైతులులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం మీ సేవా ద్వారా సాధాభైనామ చేసున్న రైతులకు మరోసారి అవకాశం కల్పించిదనీ దానికి ప్రభుత్వం నిర్ణయించిన రుసుం ఆన్ లైన్ ద్వార చెల్లించి రిజిస్ట్రేషను, చేస్తారని అర్హత కల్గిన వారు వినియోగించు కోవాలని, తెలిపారు దళారులతో కార్యాలయంకి వెళ్లకూడదనీ, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది మామూల్లు అడిగితే నేరు గా నాకు కానీ, జిల్లా కలెక్టర్ కార్యాలయం కు పోన్ చేయాలనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ చంద్రమోహన్, డిటీ పద్మాదేవీ, సీనియర్ అస్టెంట్ సుమన్, ఆర్ ఐ అశోక్, వివిధ గ్రామల జిపీఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే




పాలకుర్తి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలో, ఆయన జీవిత కృషిని స్మరించుకున్నారు. ప్రముఖ సివిల్ ఇంజనీర్‌గా, దూరదృష్టి గల ప్లానర్‌గా, కృష్ణరాజసాగర ఆనకట్ట నిర్మాణంలో విశేష పాత్ర పోషించిన విశ్వేశ్వరయ్య గారు ఆధునిక ఇంజనీరింగ్‌కు మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు. 1955లో ఆయనకు భారత రత్న అవార్డు లభించిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ గారు మాట్లాడుతూ, "ఇంజనీర్లు దేశ అభివృద్ధికి వెన్నెముకవంటి వారు. నేటి ఆధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి వంటి రంగాల్లో ఇంజనీర్ల పాత్ర అపారమైనది. సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ సాధనలో ఇంజనీర్ల సేవలు అత్యంత కీలకం" అని వివరించారు. విశ్వేశ్వరయ్య గారి స్ఫూర్తిని అనుసరించి యువతలో ఇంజనీరింగ్ రంగంపై ఆసక్తి పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండలంలోని కమలాకర్ ఏ ఈ, రామకృష్ణ ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్, రణధీర్ కరెంట్ ఏ ఈ పోగు వెంకటేష్ ఇరిగేషన్ ఏ ఈ లకు కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్, కోశాధికారి పబ్బా సంతోష్, ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ బుచ్చిరెడ్డి, నంగునూరి రవీందర్, బజ్జూరి వేణుగోపాల్, నాగమల్ల సోమేశ్వర్, ఇమ్మడి దామోదర్, పోగు శ్రీనివాస్, పన్నీరు సారంగపాణి, చిదురాల మహేందర్, రాపాక రమేష్, గజ్జి సంతోష్, మాచర్ల పుల్లయ్య, అల్లాడి వెంకన్న, మామిండ్ల శోభన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీపీని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ



కొడకండ్ల, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్ర గాంధీ నాయక్ ను పరామర్శించిన బిఆర్ఎస్ మండలం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్ర గాంధీ నాయక్ ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో బాధపడుతు బీబీనగర్ ఎయిమ్స్ హాస్పటల్ లో శస్త్రచికిత్స చేయించుకున్న, అనంతరం స్వగ్రామం గిర్నితండలో విశ్రాంతి తీసుకుంటున్న జ్యోతి రవీంద్ర గాంధీ నాయక్ ను ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెసలుసుకుని, పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఇందులో బిఆర్ఎస్ నాయకులు సిందే రామోజి, పేరం రాము, మేటి సోమరాములు, దికొండ వెంకటేశ్వరరావు, అభిమాన్ గాంధీ నాయక్ తో ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ వెంకన్న, రాజన్నలు, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర్ ఆలయంలో సినీ నటుడు సుమన్ ప్రత్యేక పూజలు



పాలకుర్తి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినీ నటుడు సుమన్ కి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జూనియర్స్ కబడ్డీ రాష్ట్రస్థాయికి ఎన్నిక

### – ముచ్చుపహడ్ గ్రామానికి చెందిన గజ్జలి జీవన్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్):– సబ్ జూనియర్స్ కబడ్డీ సెలక్షన్స్ లో మన గ్రామం నుండి రెండోసారి రాష్ట్రస్థాయికి ఎన్నికైన గజ్జల్లి జీవన్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇప్పుడు నిజామాబాద్ ముక్తల్ లో జరిగే రాష్ట్రస్థాయి సెలక్షన్స్ లో ఆడుతున్నాడు. అలాగే జీవన్ మాన గ్రామం నుండి ఆటలలో చదువులలో మంచి ప్రతిభ కనబరిచి. అందరికీ ఆదర్శంగా నిలవాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం రెండోసారి రాష్ట్ర స్థాయికి ఎన్నికైనందుకు మచ్చు పహాడ్ స్పోర్ట్స్ యూత్ అధ్యక్షులు కాసు కనకరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గట్టయ్య, కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గుండేటి రామచందర్, కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా కార్యదర్శి కొంపెల్లి అంబేద్కర్, గొల్లపెల్లి రాజు, వినోద్, వేణు సంతోషం వ్యక్తం చేశారు.

## పీహెచ్సీ లో బతుకమ్మ వేడుకలు



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో వైద్య సిబ్బంది ఆడి పాడారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రకృతిని ఆరాధించే పండువగా ప్రత్యేక గుర్తింపు పొందిందని డా. రుబీనా అన్నారు. ఈ వేడుకల్లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషకాహార బతుకమ్మ అవగాహన





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ ):– జనగాం పట్టణం లోని మహంకాళి స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రంలో ఈ పోషణ మాసం అవగాహన కార్యక్రమం భాగంగా బతుకమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది. గర్భిణీలు, తల్లులు, బాలింతలు, కిశోర బాలికలతో పాటు అంగన్వాడీ ఉపాధ్యాయినీలు, ఆయాలు ఉత్సాహంగా పాల్గొని చిరుధాన్యాలు, పండ్లు, పూలతో బతుకమ్మలను అలంకరించారు. ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ బి. పూర్ణిమ హాజరై పోషకాహారం ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయినీలు వలబోజు శ్రీవాణి, జి. స్వరూపారాణి, టీ. మాధవి, బి. స్వరూపారాణి మరియు అంగన్వాడి ఆయాలు లక్ష్మి, ప్రమీల, రేణుక, సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు, తల్లులు, గర్భిణీలు మరియు సమాజానికి పోషకాహారం యొక్క ప్రాధాన్యతను అవగాహన చేయించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 25 మండలంలో కౌలు రైతులు, గిరిజనేతర రైతులు, గిరిజన రైతులు పట్టా పాస్ పుస్తకాలు లేనిది అధికారులు యూరియా అందించడం లేదని, పంట తరణం దాటిపోతున్న రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని మండల రైతులు తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు యూరియా పంపిణీపై ఒకరిపై ఒకరు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నామ బాబురావు, అడిదల వీరభద్రం, మేడి సాగర్, వెంకట్రాంపురం, బయ్యారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

### – టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్‌వలి



ఆత్మకూరు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): వృత్తిపరంగా నిబద్ధత కలిగిన జర్నలిస్టులకే అక్రెడిటేషన్ కార్డులను జారీ చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ వలి ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల గుర్తింపునకు, ప్రభుత్వంతో పాటు ఇతర అధికారులతో సమన్వయం కోసం అక్రీడిటేషన్ తప్పక అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా నూతన కార్డుల జారీ ప్రక్రియ పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. పలుమార్లు గడువు పెంచినప్పటికీ ఈ నెలాఖరుతో కార్డుల గడువు పూర్తవుతుందని తెలిపారు. అర్హతలేని వారికి అక్రీడిటేషన్ ఇవ్వడం వృత్తి ప్రతిష్ఠకు హానికరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "నిర్దిష్ట నియమాలతో ప్రభుత్వం గట్టి విధానాన్ని రూపొందించాలి. జర్నలిస్టుల హక్కులు, బాధ్యతలు స్పష్టంగా నిర్ణయించడం వలన మీడియా వృత్తి మరింత గౌరవప్రదంగా, సమర్థవంతంగా మారుతుంది," అని సయ్యద్ వలి సూచించారు. తక్షణమే చర్యలు తీసుకొని సరైన అక్రెడిటేషన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పోషణమాసం వారోత్సవాలలో బతుకమ్మ సంబరాలు

**- గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు తగు జాగ్రత్తలు వహించాలి**

**- హబ్బు ఎంఫవర్మెంట్ కోఆర్డినేటర్ మహేశ్వరి**





నెల్లికుదురు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య) గర్భిణీలు బాలింతలు కిశోరబాలికలు ఆరోగ్యపరంగా జాగ్రత్తవహించాలని అబ్బ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ మహేశ్వరి అన్నారు.గురువారం మండలంలోని మేతరాజ్ పెల్లి సెక్టర్ లోని సౌల్ల తండా శివారు బాడ్వా తండా పరిధిలోనినాలుగోవ అంగన్వాడి సెంటర్ లో,వావిలాలరెండోసెంటర్,నరసింహులగూడెం ఒకటి రెండుసెంటర్లు కలిసి నాలుగవ సెంటర్లో ఘనంగా బతుకమ్మ పోషణమాసంఅవగాహన సదస్సునిర్వహించారు.అనంతరం సూపర్వైజర్ మల్లేశ్వరి తో కలిసి ఆమెమాట్లాడుతూ కిశోరబాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం గర్భిణీ బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి రక్తహీనతగురించిఅవగాహన కలిగించామని అన్నారు.వావిలాల టు అంగన్వాడి సెంటర్లో పోషకాహార వారోత్సవాలు బతుకమ్మపండుగ అంగన్వాడి సెంటర్ శ్రమదానంనిర్వహించారు. బతుకమ్మను వావిలాల సెంటర్లో జరపడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలోవివో అధ్యక్షురాలు, అరుణ ఐకెపి వివో లీడర్, వాడి టీచర్లు రాజ్యలక్ష్మి, శాంతమ్మ,, పద్మ, ఉమారాణి,కవిత,సుగుణ, ఆయాలు, సరోజన,మంజుల,కవిత వావిలాల సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, కిషోర్ బాలికలు, తల్లులు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 సాధించిన ధర్మారం వాసి



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం అర్ధరాత్రి విడుదల చేసిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాల్లో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బొక్క జయ సుధాకర్ ల కుమారుడు బొక్క సుధీర్ 437.5 మార్కులతో ఎంపీడీవో గా ఉద్యోగం సాధించాడు. హుస్నాబాద్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో పదవ తరగతి, హన్మకొండ జయ కాలేజీలో ఇంటర్మీడియట్, హుజురాబాద్ కిట్స్ కాలేజీలో బీటెక్ పూర్తి చేశాడు. కాగా 2023లో సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. తన అర్ధాంగి జ్యోతిర్మయి సహకారంతో అకుంఠిత దీక్షతో ఇంటి వద్ద గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యి మొదటి ప్రయత్నంలోనే 437. 5 మార్కులతో ఎంపీడీవో ఉద్యోగం సాధించాడు. గ్రామీణ ప్రాంతం నుంచి గ్రూప్ 1 ర్యాంకు సాధించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సందడిగా అట్ల బతుకమ్మ వేడుకలు





గార్ల సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పూల పండగ బతుకమ్మ వేడుకలలో భాగంగా ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం నుండే తిరొక్క పూలతో బతుకమ్మను ఇంటి వద్ద పేర్చి సంధ్యా సమయంలో మహిళలు చిన్నారులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడినారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ శాఖ వారు లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ ఐ రియాజ్ పాషా రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.గ్రామస్తులు అట్ల బతుకమ్మ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలే కుటుంబం అనుకుంటున్న గొప్ప నాయకుడు మోడీ

**- బిజెపి జిల్లా నాయకులు చట్ల సంతోష్**



నెల్లికుదురు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య) గత 12 సంవత్సరాలుగాప్రజలే తన కుటుంబం ప్రజలే తన ఆస్తి అనిభావిస్తూ పాలిస్తున్న గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అనిభారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు చట్ల సంతోష్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగాగురువారం మండలంలోని నైనాల గ్రామంలోని పాఠశాలలోమొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూఒక నాయకుడిగా చారిత్రాత్మకసమస్యలను సమయాసంగా పరిష్కరించినగొప్ప వ్యక్తి మోదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు తోట రమేష్,తోట సురేష్,నిమ్మకంటి యాకన్న,డాక్టర్ మహమ్మద్ పాల్గొన్నారు.

## బస్ డిపోలో బతుకమ్మ సంబరాలు







మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ డిపో నందు బతుకమ్మ సంబరాలు ఘనంగా డిపో మేనేజర్ వి కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి డిపో ఆడపడుచులు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుకొని వారి వారి పిల్లలను బంధువులను తీసుకొని వచ్చి డిపో నందు బతుకమ్మ ఆటపాటలతో సంబురంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ డిపో మేనేజర్ కళ్యాణి మరియు సీనియర్ అసిస్టెంట్ రుక్మిణి మరియు మహిళా ఉద్యోగులు మరియు ఆఫీస్ సిబ్బంది ఏడిసిలు మరియు సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

## బతుకమ్మ వాల్ పోస్టర్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



జనగామ టౌన్ సెప్టెంబర్ 25మేజర్ న్యూస్ సూర్య జనగాం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ బతుకమ్మ వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఇట్టి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ-దసరా శుభాకాంక్షలు తెలియజెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒగ్గు శ్రీశైలం, తాండ్ర ఆంజనేయులు ఎర్రోళ్ల యాదగిరి, తాండ్ర సాగర్,బంగారి గళ్ల కిరణ్ కుమార్, గోనేపల్లిమహేష్,కొలిపాక శ్రీనివాస్, రవి,నరేష్, హరి,శీను, వినోద్, మహిపాల్ పాల్గొనడం జరిగింది

## శోభయాత్రలో పాల్గొన్న గురుద్వార్ సిక్కులు



జనగామ టౌన్ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య సిక్కుల తొమ్మిదవ గురు తేగ్ బహదూర్ గారి 350 అమరదినోత్సవ సందర్భంగా హస్తం నుండి పంజాబ్ రాష్ట్రంలోని ఆనంద్ పూర్ వరకి శోభాయాత్ర నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా వరంగల్ నుండి జనగామ కు ఈరోజు మధ్యాహ్నం శోభయాత్ర రావడం జరిగింది ఇక్కడకి జనగామ యశ్వంతపూర్ బైపాస్ వద్దకు బస్సు యాత్ర గా రావడం జరిగింది జనగామ నుండి గురుద్వార్ సిక్కులు అందరూ ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## వీరన్న సేవలో సిద్దిపేట కలెక్టర్




భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ దర్శించుకొని, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఇందులో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ, సందీప్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో అంగరంగ

# వైభవంగా బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ ఆటపాటలతో వాసవి ఆలయంలో ఆడబిడ్డల సందడి.
- తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేసిన మహిళలు.
- 200 మంది మహిళలతో లలిత పారాయణం..



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ స్థానిక వాసవి దేవాలయంలో గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయం నుంచే రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు.అనంతరం బతుకమ్మ చుట్టూ చేరి ఆటపాట, కోలాటాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాసందడి చేశారుణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అన్నారు. ప్రకృతిని పూజించే పూలపండుగ, అని మహిళలకు ప్రత్యేకమైందన్నారు. పార్వతి దేవిని (గౌరీదేవి) కొలుస్తామన్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



# గుంతల మయంగా మల్లారం వంతెన

- ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారిన దుస్థితి
- మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజల విజ్ఞప్తి

మల్హార్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం ఆరేవాగు వంతెన అడుగడుగునా గుంతల మయంగా మారి వంతెన నిర్మాణ సమయంలో ఉపయోగించిన ఇనుప చువ్వలు తెలి ప్రమాదకరంగా మారింది. ఈ వంతెన పై ప్రయాణం చేయాలంటే ద్విచక్ర వాహన దారులకు ప్రత్యక్ష నరకంగా మారింది. తాజాగా కురుస్తున్న వర్షాలకు వంతెన పై ఉన్న గుంతల్లో వర్షం నీరు చేరి నీటి కుంటలను తలపిస్తున్నాయి. మల్లారం ఇసుక క్వారీ లారీలతో పాటు, టిజి జెన్కో కు బొగ్గు రవాణా చేస్తున్న లారీలు తో పాటు తాడిచర్ల- కొయ్యురు, భూపాలపల్లి, కాటారం, వరంగల్ వెళ్లాలంటే ప్రజలు ఈ వంతెన పై నుండే వెళ్లాలి. గతంలో నామ మాత్రంగా మరమ్మతులు చేపట్టిన ఆ మరమ్మతు పనులు మున్నాళ్ళ ముచ్చటగానే మారాయి.సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## ఘనంగా బతుకమ్మ సంబరాలు



జనగామ టౌన్, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: జనగాం పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి హాజరై ఆడపడుచులు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో సంబురంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మరియు ఉద్యోగులు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కాత్యాయనీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం



జనగామ సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): సూర్య స్థానిక జనగామ పట్టణంలోని అమ్మ బావి ప్రాంతంలో గల ఉప్పలమ్మ సహిత శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈరోజు దేవి శరన్నవరాత్రులలో భాగంగా నాలుగవ రోజు "కాత్యాయని దేవి"గా దర్శనమిస్తున్న ఉప్పలమ్మ అమ్మవారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి సక్రమంగా అమలు చేయాలి

- సిపిఐ జాతీయ మహాసభ డిమాండ్
- బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.రెండు లక్షల 70 వేల కోట్లు నిధులు కేటాయించి సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు 800 రూపాయల కూలి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చండీగఢ్ లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభ తీర్మానించినట్లు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు . బి కే యం యు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జారి సింగ్ గోరియ ప్రతిపాదించిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. వామపక్ష పార్టీల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వలసలను నిరోధించేందుకు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన చారిత్రాత్మకమైన ఈ పథకాన్ని సక్రమంగా అమలుపరిచేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, పని ప్రదేశాలలో కార్మికులకు కనీస అవసరాలైన మంచినీరు, నీడ, మెడికల్ కిట్ మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు25లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియో చెల్లించాలని , ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని,పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి పట్టణాలలోని కార్మికులకు పనులను కలిగించాలని మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మాంచిందన్నారు. గ్రామీణ, పట్టణ పేదలు ఉపాధి హామీ చట్టపరిరక్షణ, సక్రమ అమలు కోసం సమరశీలపోరాటాలు నిర్వహించాలని సిపిఐ జాతీయ మహాసభ పిలుపు నిచ్చినట్లు వెంకట్రాములు